నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 9 జనవరి 2023



హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేద్దామని టీపీసీసీ ఫిషేర్మ్యాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ తెలిపారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని గాంధీ భవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హత్ సే హత్ జోడో కార్యక్రమనికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర కమిటీ సూచన మేరకు దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాల కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలో చెరకు శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో 2023 సాధారణ ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులతో పాటు దుబ్బాక నియోజకవర్గం చెందిన పాల్గొన్నారు.

జ్ఞాన కెరటాలు పుస్తకం ఆవిష్కరణ



నవ తెలంగాణ-సిద్దిపేట

రంగనాయక రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పిన్నింటి మహేంద్రా రెడ్డి రాసిన వర్తమాన శతకం జ్ఞాన కెరటాలు పుస్తకాన్ని రంగనాయక రచయితల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ పి రామస్వామి, కొండపాక మండల ఎంఈఓ పురుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కథాశిల్పి అయిత చంద్రయ్య, ప్రముఖ కవి కొమురవెల్లి అంజయ్య, బాల సాహితీవేత్త ఉండ్రాల రాజేశం, పద్యకవి సింగీతం నరసింహారావు, శ్రీవాణి సాహిత్య పరిషత్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తెలంగాణ రచయితల సంఘం సిద్దిపేట అధ్యక్షులు పొన్నాల బాలయ్య, ప్రముఖ కవి, గాయకులు వర్కోలు లక్ష్మయ్య, రంగనాయక రచయితల సంఘం కోశాధికారి ఎండి సయ్యద్, ప్రధాన కార్యదర్శి చందా రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ పది, ఇంటర్‌లో అడ్మిషన్లకు ఆహ్వానం

నవతెలంగాణ-నంగునూరు

ఓపెన్ స్కూల్ విద్యా విధానంలో పది, ఇంటర్మీడియెట్‌లో అడ్మిషన్లు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అడ్మిషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు నంగునూరు ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9912959850 సెల్ ఫొన్‌లో సంప్రదించాలన్నారు.

ప్రియదర్శిని కాలనీలో ముగ్గుల పోటీలు



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రియదర్శిని కాలనీలో సంక్రాంతి సంబరాలను సందర్భంగా ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి, ఉత్తమ ముగ్గు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమములో అధ్యక్షులు బాలమల్లు, ప్రధాన కార్యదర్శులు కిష్టయ్య, కోశాధికారి మోహన్, ఉపాధ్యక్షులు రాజు, గౌరవ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి కొటేశ్, కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారును కలిసిన అంగడికిష్టాపూర్ సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన తహసీల్దారుగా భాగ్యరేఖ శనివారం బాధ్యతలు చేపట్టారు. అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములుగౌడ్, ఉపసర్పంచ్ కె.కొండల్ రెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండలాధ్యక్షులు కంది నరసింహా చారి, వార్డు సభ్యులు కుమ్మరి కనకయ్య, నాయకులు రాపోలు సుదర్శన్ గౌడ్,రాపోలు రాముగౌడ్, తదితరులున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్కుక్



ఈ నెల 9న మర్కుక్ ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీపీ తాండ పాండుగౌడ్ ఆదివారం తెలిపారు. మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సేవారత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల ద్విచక్ర వాహన మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల సేవారత్న అవార్డు పొందిన మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్‌ను ఆదివారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మేకల కనకయ్య ముదిరాజ్ సమాజ సేవలో ముందు వరసలో ఉంటూ, పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన హైదరాబాద్‌లో సాహిత్య అకాడమీవారు సేవారత్న అవార్డు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ, గణేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, యూనియన్ సభ్యులు నరేష్, నందు యాదవ్, సిద్ధు, సురేష్, సాజిత్, గోపి, రమేష్, నరేష్, బాబు, మహేష్ బాబు, ఆనంద్, వినోద్ తదితరులున్నారు.

నేడు గోదా రంగనాథస్వామి కల్యాణం

నవతెలంగాణ-నంగునూరు

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వేంకటేశ్వరాలయంలో సోమవారం గోదా రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటలకు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, మధ్యాహ్నం 12 గంటలకు స్వామి కల్యాణం, తీర్థప్రసాద, అన్న వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేటలోని వికాస తరంగిణి సభ్యులు హజరౌతారని, కల్యాణంలో పాల్గొనే భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

'కంటి వెలుగు'కు సర్వం సిద్ధం

- 18న ప్రారంభం.. 100 రోజుల పాటు కొనసాగింపు
- డాక్టర్లు, వైద్య సిబ్బంది, డేటా ఆపరేటర్లు
- జిల్లా, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో ప్రచారం
- మూడు జిల్లాల్లో ఏర్పాట్లు.. వైద్య సిబ్బంది నియామకం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కంటివెలుగు రెండో విడత కార్యక్రమానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గిన్నీస్‌బుక్ రికార్డు కాబోతుంది. చూపు సన్నగిల్లి చీకట్లు కమ్ముకుంటున్న లక్షలాది మందికి వెలుగులు ప్రసాదించే కార్యక్రమం విజయవంతమయ్యేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సొంత జిల్లా కావడంతో వందశాతం సక్సెస్ అయ్యేలా ప్రచారం, సన్నద్ధం చేస్తున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ కలెక్టర్లు, డీఎం హెచ్‌ఓల ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన బృందాల్లో వంద రోజులు పనిచేసే వైద్యులు, సిబ్బంది రడీ అయ్యారు. ఈ నెల 18న ప్రారంభించే కంటి వెలుగు కార్యక్రమానికి మూడు జిల్లాల్లోనూ ఏర్పాట్లు జరుగుతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలు కూడా భాగస్వామ్యమవుతున్నాయి. ఈ నెల 6 రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిర హరీష్‌రావు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కంటివెలుగుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ ఛైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 69 బృందాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 17 లక్షల జనాభా ఉంది. కంటి చూపు సమస్యలున్న వాళ్లందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 100 రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులన్నీ కవర్ అయ్యేలా బృందాలు షెడ్యూల్స్ మేరకు కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. సిద్దిపేట జిల్లాలో కూడా కంటివెలుగు ప్రోగ్రాం కోసం 45 బృందాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ బృందాల ద్వారా కంటి సమస్యలున్న ప్రజలందిరికీ కంటి పరీక్షలు చేస్తారు. మెదక్ జిల్లాలోనూ 40 బృందాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఉచిత కంటి అద్దాల పంపిణీ

కంటి సమస్యలు ఉన్నవారిని పరీక్షించడంతో పాటు వారికి అవసరమైన కంటి అద్దాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నది. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలుఉ చేయిస్తారు. కంటి సమస్యలతో బాదపడుతున్న వారికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోపడనుంది. వృద్ధులకే కాకుండా చిన్న పిల్లలకు కూడా కంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కంటి సమస్యలనేవి ప్రస్తుత కాలంలో అన్ని వయస్సుల వారికి కూడా వస్తున్నందున ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన రానుంది. మూడు జిల్లాల్లోనూ వైద్య పరీక్షలు పూర్తయ్యాక ఎంత మందికి కంటి అద్దాలు అవసరపడితే అన్ని అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తారు. రోగులకు అందజేసే అద్దాల బాక్స్‌పైన రోగి పూర్తి వివరాలను తెలియజేసే బార్‌కోడింది ఉంటది. ఇప్పటికే జిల్లాలకు కంటి అద్దాలు వచ్చారు. కంటి అద్దాల తయారీ కూడా సంగారెడ్డి జిల్లాలోనే అవుతున్నందున కంటి అద్దాల కొరత ఏర్పడబోదని మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. విద్యార్థులకు కూడా కంటి సమస్యలుంటే వారికీ వైద్య పరీక్షలు చేస్తారు. వారికున్న కంటి చూపులోపాల్ని బట్టి రీడింగ్ అద్దాలు ఇస్తారు. అదే విధంగా ఎవరికైనా శస్త్ర చికిత్సలు చేయాల్సి వస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయిస్తారు. కంటి సమస్యలతో ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లి డాక్టర్ ఓపీ ఫీజులు, వైద్య పరీక్షలు, కంటి అద్దాలు, ఆపరేషన్లు, మందుల కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వమే ఉచిత వైద్య సేవలు, అద్దాలు అందిస్తున్నందున ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది.



100 రోజులు...154 బృందాలు



సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని 10 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ నెల 18 ప్రారంభిస్తారు. వంద రోజుల పాటు కంటి వైద్య పరీక్షలు నిర్వహించేదు అవసరమైన ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల్లో కలిపి 154 వైద్య బృందాలు పనిచేయనున్నారు. ఒక్కో బృందంలో పది మంది ఉంటారు. ఒక్కో బృందంలో మెడికల్ ఆఫీసర్, పారామెడికల్ అప్తాలమిక్ అసిస్టెంట్, హెల్త్ సూపర్ వైజర్, ఇద్దరు ఏఎన్ఎంలు, డేటా ఆపరేటర్, ముగ్గురు ఆశా వర్కర్లు రోజులకు అద్దాలు పంపిణీ చేస్తారు. ఒక్కో బృందం రోజుకు 128 మంది వరకు కంటి పరీక్షలు చేస్తారు.

ఉపయోగపడిన తొలి విడత

తొలి విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతమైంది. సంగారెడ్డి జిల్లాలో 4224 శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల ద్వారా 6.50 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 1,18526 మందికి కంటి అద్దాలిచ్చారు. 78629 మంది రోగులకు ఆపరేషన్లు చేశారు. మెదక్ జిల్లాలో 20 బృందాల ద్వారా 397 గ్రామాల్లో 489316 మందికి కంటి పరీక్షలు చేశారు. 63375 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లాలోనూ 40 బృందాల ద్వారా 6 లక్షల మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 90 వేల మందికి అద్దాలిచ్చారు. ఈ సారి కూడా రెండో విడతలో లక్షలాది మంది కంటి వైద్యం కోసం వస్తారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని సంగారెడ్డి డీఎంహెచ్‌ఓ డాక్టర్ గాయత్రిదేవి తెలిపారు.

పద్మశాలీ సమాజం కోసం పరితపించే గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

గత ప్రభుత్వాలు రాష్ట్రం ఏర్పడక ముందు పద్మశాలీలకు అంతా ప్రాముఖ్యత ఇవ్వలేదని, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పద్మశాలీలకు రాజకీయంగా, అధికారికంగా గౌరవ స్థానం లభించిందని, సీఎం కేసీఆర్ పద్మశాలీ సమాజం కోసం పరితపించే గొప్ప వ్యక్తిని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని వడ్డేపల్లి దయనంద్ గార్డెన్‌లో సిద్దిపేట జిల్లా పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్, ఆయన కార్యవర్గ సభ్యులతో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర కార్య వర్గ ప్రమాణ స్వీకారానికి ఏ విధంగా కుల ప్రజలు వస్తారో.. అదే విధంగా జిల్లా కార్యవర్గానికి పద్మశాలీ సమాజ ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం పరితపించే అధ్యక్షులు డాక్టర్ సతీష్ అని అన్నారు. పద్మశాలీ పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామన్నారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదగాలన్నారు. పద్మశాలీ సమాజం కోసం ఉద్యమించిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పద్మశాలీ సమాజ అభివృద్ధి కోసం నా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ తరపున రావాలిసిన సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లడుతూ 8 ఎండ్ల కాలంలో ఇద్దరు ఛైర్మన్ల నియామకాలలో మంత్రి హరీశ్‌రావు చొరవ ఉందన్నారు. జల దృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. రాజకీయ అనుభవంతో హరీశ్‌రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు చేశారన్నారు. త్రిప్టు పథకం ద్వారా వేలాది మంది చేనేత కార్మికులకు సాయం అందిందన్నారు. కేంద్రం చేనేత పరిశ్రమను విస్మరించి పాలన చేసిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో చేనేత ఆత్మహత్యలు ఆగాయన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, వరంగల్ మేయర్ సుధారాణి, టెక్స్టైల్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ జీఎస్టీ ద్వారా చేనేతలను కేంద్రం ఇబ్బందులు పెడుతోందన్నారు. పేదల కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వం కోసం అండగా ఉందామన్నారు. డాక్టర్ కొండా లక్ష్మణ్ విగ్రహ ప్రతిష్ఠ జరగడం సంతోషమన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు పోవాలన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు పద్మశాలీలను విస్మరించాయన్నారు. చేనేత కార్మికులు వలసలు వెళ్లి ఇబ్బందులు పడ్డారన్నారు. బతుకమ్మ చీరల ద్వారా సిరిసిల్ల అభివృద్ధి చెందిందన్నారు. చైర్మన్‌గా ఎన్నికయ్యాక ఆర్థిక మంత్రి హరీశన్న నాకు రిటర్న్ గిఫ్ట్ రూ.100 కోట్లు మొదటగా, ఆ తర్వాత మరో రూ.50 కోట్లు ఇచ్చారని, చేనేతలకు ఉపాధి లభించిందన్నారు. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ కృష్ణార్జునులుగా చల్లగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు ప్రజాప్రతినిధులు కీర్తి సురేష్, రాజనర్సు, గుండు భూపేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టీ 4కు మారుస్తాం



- రజక వృత్తిదారులకు మంత్రి హరీశ్‌రావు హామీ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రజకుల లాండ్రీ షాపులు, నాయిబ్రాహ్మణుల హేర్ సెలూన్లకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్‌టీ 2 క్యాటగిరి నుంచి ఎల్‌టీ 4 క్యాటగిరికి మారుస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హామీ ఇచ్చారు. ఆదివారం రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను మంత్రి హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఇతర నాయకులు ఉచిత కరెంట్ క్యాటగిరి ఎల్‌టీ 2 నుంచి ఎల్‌టీ 4కు మార్చాలని కోరారు. ఎల్‌టీ 2 క్యాటగిరి వల్ల తెలంగాణలో సెలూన్, లాండ్రీషాపులకు వస్తున్న అధిక బిల్లుల గురించి 'నవతెలంగాణ'లో ఈ నెల 5న మెయిన్ పేజీలో 'ఉచిత విద్యుత్‌కు తూట్లు' లాండ్రీ షాపుల నుంచి బిల్లుల వసూలు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. జహీరాబాద్‌లో పాండరీ అనే రజకుడి లాండ్రీషాప్‌కు రూ.36 వేల కరెంట్ బిల్లు వచ్చింది. మరో వ్యక్తి షాపుకు కూడా రూ.45 వేల బిల్లు వేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో లాండ్రీ షాపులకు వస్తున్న కరెంట్ బిల్లులపై నవతెలంగాణ పరిశీలించి వార్తలు రాసింది. నవతెలంగాణ రాసిన కథనానికి స్పందించిన రజక సంఘం నాయకులు మంత్రి హరీష్‌రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి ఉచిత విద్యుత్ ఎల్‌టీ 4కు మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రజకులు, నాయిబ్రాహ్మణులకు ఉచిత కరెంట్‌ను ఎల్‌టీ 2 క్యాటగిరి కింద ఇస్తున్నారు. దీని వల్ల యూనిట్‌కు రూ.12 టారిఫ్ వర్తిస్తుంది. దాన్ని మార్చి ఎల్‌టీ 4 క్యాటగిరి కిందికి మార్చాలని నవతెలంగాణ నొక్కి చెప్పింది. ఎల్‌టీ 4 క్యాటగిరి కింద యూనిట్‌కు రూ.4 బిల్లు మాత్రమే పడుద్ది. 250 యూనిట్లలోపు వాడితే ఉచిత కరెంట్ వర్తిస్తుంది. అంతకు మించి కరెంట్ వాడితో యూనిట్‌కు రూ.4 బిల్లు పడుతుంది. ప్రస్తుతం ఉన్న ఎల్‌టీ 2 కింద 250 యూనిట్లు దాటితే యూనిట్‌కు రూ.12 చొప్పున ప్రతి 50 యూనిట్లకూ స్లాబ్ రేట్ పెరిగి లాండ్రీ షాపులకు వేలల్లో బిల్లులు వస్తున్నాయి. మంత్రి హరీష్‌రావు ఇచ్చిన హామీ మేరకు ఉచిత కరెంట్ ఎల్‌టీ 4కు మార్చితే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రజక, నాయిబ్రాహ్మణులకు ఎంతో ఉపయోగపడనుంది.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవ తెలంగాణ-గజ్వేల్



పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంత రైతులు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పత్తి, మొక్కజొన్న, వరి, జొన్న పంటలతో పాటు అక్కడక్కడా కూరగాయలు, పూల పంటలు సాగు చేస్తున్నట్లు చెప్పారు. చీడపీడల ఉధృతి పెరగడంతో పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాని తెలిపారు. పంటను కాపాడుకునేందుకు రైతులు పెద్ద మొత్తంలో ఖర్చు చేసి పురుగుమందులు పిచికారీ చేసినా పంట చేతికిరాకపోగా అప్పులు తడిసిమోపెడయ్యాయని తెలిపారు. రైతులకు అప్పులు కుప్పలుగా మారినట్లు చెప్పారు. కౌలు రైతులయితే కోలుకో లేకుండా చేసింది కనీసం ఉన్నదానికైనా గిట్టుబాటు ధర వస్తే అప్పులన్నా తీర్చొచ్చని అనుకుంటుంటే.. రైతుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. చేతికొచ్చిన పత్తిని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు లేక రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. దళారులు వాళ్లకి ఇష్టం వచ్చిన తక్కువ ధరకే పత్తిని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పదోన్నతులు, బదిలీలు లేక విద్యా వ్యవస్థ నిర్వీర్యం

నవ తెలంగాణ-సిద్దిపేట



దశాబ్ద కాలంగా విద్యారంగంలో పదోన్నతులు లేకపోవడం, ఐదు సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టి విద్యారంగాన్ని కాపాడాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్దన్ అన్నారు. స్థానిక శిశు మందిర్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో "బదిలీలు, పదోన్నతులు - ప్రభుత్వ వైఖరి" అన్న అంశంపై కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మాత్రమే బదిలీలు, పదోన్నతులు అంటూ, ఎన్నికల తర్వాత వాటి గురించి ఆలోచించకపోవడం తగదని అన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని ఆదాయ వనరుగా కాకుండా, పేద ప్రజల సంక్షేమంగా భావించి నిధులను కేటాయించి, విద్యారంగాన్ని అభివద్ధి చేయాలన్నారు. చాలామంది ఉపాధ్యాయులు 20 సంవత్సరాల కంటే ఎక్కువ కాలంగా పదోన్నతులు లేక ఒకే క్యాడర్లో పని చేయడం అనేది బాధాకరమని అన్నారు. దశాబ్ద కాలం కంటే ఎక్కువగా ఒకే ప్రాంతంలో పనిచేయడం, బదిలీలు లేకపోవడం మూలంగా ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల కొరకు కాకుండా చిత్తశుద్ధితో బదిలీలు, పదోన్నతులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళీధర్, రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బాలకిషన్, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ గౌడ్, జైపాల్, బుచ్చిరెడ్డి, రవి, సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటివేటర్ అపహరణ

నవతెలంగాణ-అక్కన్నపేట

కొంతకాలం నుంచి అక్కన్నపేట మండలంలో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. రైతులనే లక్ష్యంగా చేసుకొని వ్యవసాయ బావుల వద్ద ఉన్న విలువైన వస్తువులను దొంగలిస్తున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. తాజాగా అక్కన్నపేట మండలంలోని కపూర్‌నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో బాలు తండాకు చెందిన బాదావత్ రాజు, తండ్రి జములా నాయక్ రైతు రోటివేటర్‌ను శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితులు తెలిపారు. రైతు చెప్పిన వివరాల ప్రకారం... బాధితుడు రాజు తన ట్రాక్టర్ రోటివేటర్‌ను నందారం గ్రామానికి చెందిన రైతు బోడపట్ల ఎల్లయ్య పొలం వద్ద ఉంచాడు. ఆదివారం ఉదయం వచ్చి చూసేసరికి అక్కడ రోటివేటర్ కనిపించలేదు. చుట్టుపక్కల వాళ్లందరినీ అడిగి చూసాడు. ఎవరూ తీసుకెళ్లలేదని చెప్పారు. పొలం వద్దకు ఏదో వాహనం వచ్చినట్టు గుర్తులు కనిపిస్తున్నాయి. దీంతో బాధితుడు రోటివేటర్‌ను ఎవరో దొంగిలించాలని గ్రహించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్లు, పశువులను కూడా దొంగిలించిన ఘటనలు జరుగుతున్నాయి. పశువులు దొంగలించిన వారిని పోలీసులు పట్టుకున్నారు. మోటార్లు ఎత్తుకెళ్లిన వారిని ఇప్పటివరకు కనిపెట్టలేదు. కొన్ని నెలలుగా ఒక ముఠా ఈ వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో రైతులు వ్యవసాయ పొలాల వద్ద వస్తువులు, పశువులను ఉంచడానికి భయపడుతున్నారు. మరి పోలీసులు వారిని త్వరగా పట్టుకొని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

రోటివేటర్ అపహరణకు గురైన ప్రదేశం



కార్యకర్త హెూటల్ ప్రారంభోత్సవంలో రాజనర్సింహ



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి చౌరస్తాలో నేరేడుగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త చిన్న నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు ఆర్థికాభివృద్ధి దిశగా ఆలోచనలు చేయాలని, పార్టీ బలోపేతానికి కూడా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆక్సన్పల్లి పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజు, మాజీ ఎంపిటిసి రాజి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జోగిపేట కౌన్సిలర్లు ఎస్ సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, నాయకులు అశోక్, మహేష్ గౌడ్, శ్రావన్, పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
సోమవారం 09 జనవరి 2023



పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- కొండాపూర్

పద్మశాలి సంఘం 2023 నూతన సంవత్సరంక్యాలెండర్‌ను టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింత ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎటువంటి సమస్యలు ఉన్నా సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. సంఘం అభివృద్ధికి తన వంతుగా సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఎం విటల్, నాయకులు మాణిక్యం, ప్రభు, రాకేష్, మునగాల వీరేశం, ప్రవీణ్, సుధాకర్, మునగాల కృష్ణ, మహేందర్, చండేశ్వర్ పద్మశాలి యూత్ సభ్యులు పాల్గొన్నారు.



అట్టహాసంగా ప్రారంభమైన టీజేఎఫ్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పదవ ప్లీనరీ మహాసభలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాధారణ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్. ఆ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి గూడు కల్పించిన కౌన్సిలర్



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మున్సిపాలిటీలోని రెండో వార్డు మాంగల్పేట్‌లో జీవిస్తున్న అనాథ వృద్ధురాలు పుట్టి దుర్గమ్మకు కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షెట్కార్ షెడ్ హౌస్‌ను ఏర్పాటు చేసి గూడు కల్పించారు. ఈ సందర్భంగా ఆ షెడ్‌ను ఎమ్మెల్యే తనయుడు, రాష్ట్ర నాయకులు రోషన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. వృద్ధురాలికి గూడు కల్పించిన కౌన్సిలర్‌ను అభినందించారు. అనంతరం వృద్ధురాలికి బట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు పండరి ముదిరాజ్, సాయి యాదవ్, రవి, ఎలుగొట్ల నర్సింలు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ముత్తంగి చర్చి అభివృద్ధికి రూ.10 లక్షల విరాళం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని ముత్తంగి గ్రామ పరిధిలో గల ముత్తంగి చర్చి అభివృద్ధి కోసం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆదివారం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి చర్చి ప్రతినిధులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన గ్రామ సర్పంచ్ ఉపేందర్, రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మెరాజ్ ఖాన్ సందీప్, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రోషన్ రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని తుర్కాపల్లి తాండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముడావత్ బీక్యా నాయక్ సతీమణి చాందిబాయి మృతి చెందింది. కాగా మృతురాలి కుటుంబాన్ని ఎమెమల్యే తనయుడు, రాష్ట్ర నాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతురాలి కుమారుడు ప్రేమ్‌కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మండలాధ్యక్షులు పరమేశ్వర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు ఎం.రవీందర్, నెహ్రూ తదితరులు ఉన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామానికి చెందిన చెవిటి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని సర్పంచ్ అభిశెట్టి రాజ శేఖర్.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మృతికి సంతాపం తెలిపారు. అంతేకాకుండా గ్రామ బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా రూ.10వేలు ఆర్థిక సాయాన్ని మృతురాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కె మురళి, చెవిటి నర్సింహ, శేఖర్, శ్రీనివాస్, రాజు శ్రీనివాస్ రెడ్డి, చెవిటి పెంటయ్య, చెవిటి శ్రీశైలం, యాదగిరి ,చెన్నయ్య తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఝరాసంగం

జహీరాబాద్ డివిజన్ ముదిరాజ్ సంఘం 2023 క్యాలెండర్‌ను 108 వైరాగ్యశిఖామని అవదుత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర స్వామి, చేతుల మీదుగా ఆదివారం మండలంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు నారాయణ ముదిరాజ్,నాయకులు సంగప్ప,గోపాల్, శంకర్, శ్రీశైలం, బరూర్ దత్తాత్రి, మనయ్యా, సున్నం సత్యనారాయణ, విఠల్, సుధాకర్, శివరాజ్,రవి, అశోక్,విశ్వనాథ్ తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-పుల్కల్

చౌటకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96కు చెందిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు పరిచయాలు చేసుకుంటూ.. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పిడి రామకృష్ణ, ఎల్లప్ప, నాగభూషణం, మనోహర్ రెడ్డిలు ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు గౌడ్, యాదగిరి, రాజలింగం, ఆయా గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణ మహిళా మోర్చా కార్యదర్శిగా సుబ్బలక్ష్మి



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ సంగారెడ్డి జిల్లా సంస్థాగత నిర్మాణంలో భాగంగా పట్టణ మహిళా మోర్చా కమిటీకి మహిళలని ఎన్నుకున్నారు. బీజేపీ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కే.ఈశ్వరి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్ ఆధ్వర్యంలో పట్టణ మహిళా మోర్చా కార్యదర్శిగా యు .సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా కే.వనజా రెడ్డి, కే.వాణి రెడ్డిలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

అన్ని వర్గాల సంక్షమానికి ఎమ్మెల్యే కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ పరిధిలోని న్యూ లైట్ చర్చి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ అందించిన రూ.15 లక్షల విరాళాన్ని ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చి ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసు కుని వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో జీఎంఎస్ఆర్..

తెల్లాపూర్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు
- 11న రవాణా రంగ కార్మికుల ముగింపు సభను జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని, ఈనెల 11న రవాణా రంగ కార్మికుల ముగింపు సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు కార్మికులకు పిలుపునిచ్చారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం సీఐటీయూ ఆఫీస్ సుందరయ్య భవన్లో నిర్వహించారు. అనంతరం రవాణ రంగ కార్మికుల సంఘర్ష యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మిలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 3 నుంచి 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్-సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘర్ష యాత్రను నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డిలో ఈనెల 11న మధ్యాహ్నం 2 గంటలకు యాత్ర ముగింపు సభ ఏర్పాటు చేశామన్నారు. ఈ బహిరంగ సభకు జిల్లాలోని ఆటో, స్కూల్ బస్ డ్రైవర్, డిసిఎం, ట్రాలీ,టాక్సీ,వ్యాన్,అద్దె బస్సులు, ఆర్టీసీ ట్రాక్టర్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని, పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని, 2019 మోటార్ వాహన చట్టం లో సవరణలు చేయాలని, ఆర్టీసీ పరిరక్షణకు తదితర డిమాండ్ల సాధనకు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాత్రకు కార్మికులంతా కలిసి రావాలని, హక్కులు కాపాడుకోవాలన్నారు. కార్మికులపై రోజురోజుకు పెరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్బంధాలు, పోలీసులు, ప్రయివేట్ ఫైనాన్స్ వారి వేధింపులు ఆపాలన్నారు. రోజురోజుకు పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని, కానీ కేంద్ర ప్రభుత్వం రవణంగా రవాణా రంగ కార్మికుల కోసం పట్టించుకోవడం లేదన్నారు. వెంకటేష్, మహేందర్, శ్రీనివాస్, మధు, రాహుల్, అశోక్, శంషుద్దీన్, లక్ష్మణ్, బాబా, మల్లేశం, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతరాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

జాతరాలు తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలం భానురు గ్రామంలోని ఎల్లమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన అమ్మ వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయ కత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అన్ని పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున నిధులిస్తున్నారన్నారు. జాతరలతో పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా సంబురంగా జాతర ఉత్సవాలని నిర్వహించుకోవడం ఐక్యతకు ప్రతీక అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండా లని ఆకాంక్షించారు. ఆలయ ధర్మకర్త కృష్ణ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ప్రభు గౌడ్, అధ్యక్షులు కృష్ణ గౌడ్, శివ,మహేష్,సాగర్, సంఘం సభ్యులు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- స్థలాలున్న వారికి వెంటనే ఇంటి నిర్మాణాలకు నిధులు ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్



నవతెలంగాణ-జహీరాబాద్

భూముల్లేని పేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించడంతో పాటు.. స్థలాలున్న వారికి ఇంటి నిర్మాణాల కోసం డబ్బులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామంచందర్ డిమాండ్ చేశారు. జహీరాబాద్ మండలంలోని బర్దిపాడ్ గ్రామంలో ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి రాంచందర్ హాజరై మాట్లాడారు. గ్రామంలో సర్వేనెంబర్ 83లో మిగిలిన ప్రభుత్వ భూమిని భూమిలేని నిరుపేదలకు, కూలీలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు భూమి పంచాలని ఎనిమిదేండ్లుగా పోరాటం చేస్తే.. ఆర్డీఓ రెవెన్యూ సిబ్బంది సర్వేలను చేసి రిపోర్టు వారి వద్ద పెట్టుకొని భూములు మాత్రం పంచలేదని విమర్శించారు. ఈ భూముల్లోఉ న్నవారు అక్రమంగా భూమిని ఆక్రమించుకున్నవారే అని ఆరోపించారు. వారి వద్ద నుంచి భూమిని తీసుకొని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించలేదని ..కనీసం ప్రభుత్వం ప్రకటించిన డబ్బులనైనా ఇస్తే ఇల్లు నిర్మించుకుంటారన్నారు. తరతరాలుగా భూములను అనుభవిస్తున్న వారికి సైతం నేటికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఈ సమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేనియెడల రెవెన్యూ కార్యాలయాలను దిబ్బందనం చేస్తామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింలు, యేసయ్య, సంజీవులు, రత్నయ్య, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైలాన్ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

గడ్డపోతారంలోని మైలాన్ పరిశ్రమలో ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు మృతి చెందిన విషయం విధితమే. కాగా కార్మికుల మృతికి యాజమాన్యమే బాధ్యత వహించాలని, యజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. యజమాన్యం నిర్లక్ష్యం ఫలితంగానే కార్మికులు చనిపోయారన్నారు. యజమాన్యం కార్మికుల భద్రత కోసం ఏమాత్రం కృషి చేయడం లేదన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయకపోతే.. పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆధ్వర్యంలో పరిశ్రమ వద్ద నిరసన చేయడం జరిగింది. కాగా సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమ వద్ద నిరసన తెలిపారు. శేఖర్, రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ప్రగతి భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వం మొండి వైఖరి వీడి.. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హర్షద్, అనిల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1600/800 మీటర్లు రన్నింగ్ క్వాలిఫై అయిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షకు అనుమతించాలని, హైకోర్టు ఉత్తర్వులను అనుసరిం చాల న్నారు. అలాగే మల్టిపుల్ ప్రశ్నలకు ఏడు మార్కులు కలపా లన్నారు. ప్రిలిమ్స్ పరీక్షలో తప్పుడు ప్రశ్నలకు మార్కులు కల పాలని డిమాండ్ చేశారు. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ తప్పుడు నిర్ణయాల మూలంగా వేలాదిమంది నిరుద్యోగ అభ ్యర్థులు నష్టపోయారన్నారు. డిజిటల్ విధానంలో కాకుండా, పాత పద్ధతిలోనే మన్యువెల్ గా ఎత్తు కొలవాలన్నారు. సివిల్, ఫైర్ మెన్, కమ్యూనికేషన్ విభాగల్లో బెస్ట్ ఆఫ్ టూ ఈవెంట్స్ అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళ నలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కమిటీ నాయకులు శ్రీకాంత్, బుచ్చయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలు గిట్టుబాటయ్యేనా?



నవతెలంగాణ-న్యాల్‌కల్

పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా పంటలకు ధర లభించక పోవడంతో రైతన్నల పరిస్థితి అగోమ్యగోచరంగా మారు తుంది. పంట పండిచడం ఒకెత్తు అయితే.. దాన్ని విక్రయించడం అంతకు మించిన భారంగా కనిపిస్తున్నది. దిగుబడులు వచ్చినప్పటికీ.. ధర సరిగ్గా లేకపోవడంతో అన్నదాతలపై అప్పు భారం పెరుగుతూనే ఉన్నది. కాగా మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామానికి చెందిన ఓ రైతు రెండు ఎకరాల్లో ఆలు పంట సాగుచేస్తున్నాడు. అయితే నాలుగు నెలలు కష్టపడి పంట తీసినా.. సరైన ధర లభించడం లేదని వాపోతున్నాడు. ఈసారి పంట దిగుబడి బాగానే వచ్చేలా ఉన్నదని.. అయితే అందుకు తగినట్టుగా గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాడు. విత్తనాలు నాటిన నుంచి పొలం దున్నడానికి ట్రాక్టర్ ఖర్చు, కూలీల ఖర్చు, క్రిమీ సంహారఖ మందుల ఖర్చుతో వేలల్లో పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని.. కాబట్టి పంటకు మంచి ధర లభిస్తేనే తమ నాలుగు నెలల కష్టానికి ఫలితం ఉంటుందని చెబుతున్నాడు.



ముగిసిన న్యాల్కల్ క్రికెట్ టోర్నమెంట్

- విన్నర్‌గా హద్నూర్, రన్నర్‌గా చిలపల్లితాండా జట్లు
- ముగింపు మ్యాచ్‌కు హాజరైన ఎమ్మెల్యే
- నిర్వాహణకు సహకరించిన షకీల్, దేశెట్టి పాటిల్‌కు ప్రత్యేక అభినందన





నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ శివారులోని పీర్ గైబ్ సాహెబ్ దర్గా లాంటి గ్రామీణ ప్రాంతంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో అభినందనీ యమని జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక రావు అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు ప్రోత్సహించిన బీఆర్ఎస్ ముంగి గ్రామ నాయకుడు సయ్యద్ షకీల్, గుంజేటి ఎంపీటీసీ దేశెట్టి పాటిల్‌ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. కాగా 12 రోజులుగా కొనసాగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. వివిధ మండలాల నుంచే కాకుండా జహీరాబాద్ పట్టణం నుంచి పలు జట్లు వచ్చి పోటీల్లో పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ముగింపు మ్యాచ్‌కు ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఫైనల్ మ్యాచ్‌లో హద్నూర్ గ్రామ టీం.. ఝరాసంగం మండలంలోని చిలపల్లితాండా జట్లు తలప డ్డాయి. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో హద్నూర్ టీం విజయం సాధించి విన్నర్‌గా నిలిచింది. చిలపల్లితాండా టీం రన్నర్‌గా నిలిచింది. విన్నర్ జట్టుకు సయ్యద్ షకీల్ తన సొంత సాయంగా రూ.30వేలు, రన్నర్ జట్టుకు ఎంపీటీసీ దేశెట్టి పాటిల్ రూ.15వేలు అందజేశారు. అనంతరం వారికి బహుమతులను అందజేసి సన్మానించారు. అంతకుముందు పీర్ గైబ్ సాహెబ్ దర్గాలో ఎమ్మెల్యే చదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్సీ తనయుడు తన్వీర్, జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, శివస్వామి, హద్నూర్ రాజ్ కుమార్, షబ్బీర్ ఖాన్, రాజేందర్ రెడ్డి, ఖలీల్, సంజీవు, అత్నూర్ వసీం ,ప్రవీణ్, మక్సుద్ అలీ, క్రికెట్ నిర్వాహకులు ముస్తఫా, ముస్తాక్, వివిధ గ్రామాల క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివిన 1996 - 97 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రామచంద్రాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. పదో తరగతి పూర్తి చేసుకుని సుమారు 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో గత కొన్ని నెలలుగా నిర్వాహకులు ఉపాధ్యాయులు, విద్యార్థుల చిరునామాలను సేకరించి సంప్రదించి సమ్మేళనం విజయవంతం చేశారు. అప్పుడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఒకే చోటకి చేర్చి సమ్మేళనంలో ఆవారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అప్పటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని చూసి ఉపాధ్యాయులు మంత్ర ముగ్ధులయ్యారు. విద్యార్థులు ఇన్ని సంవత్సరాలు అయినా వివిధ ప్రాంతాలలో ఉన్న తమను గుర్తుపెట్టుకొని ఈరోజు ఇలా ఆత్మీయతను పంచడం, సన్మానించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులను ఎప్పుడూ గుర్తు పెట్టుకొని గౌరవిస్తామని.. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని విద్యార్థులు ప్రార్థించారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సందడిగా గడిపారు. అప్పటి ప్రధానోపాధ్యాయురాలు ఉషా, ఉపాధ్యాయులు నాగభూషణం, అమీరుద్దీన్, సుబ్బారెడ్డి, ఇందిరా భాస్కర్, మంజులవాణి, హెలీన, కిష్టయ్య, పూర్వ విద్యార్థులు వీరప్రసాద్, వెంకటేష్, సంగీత, శ్రీనివాస్, చంద్రశేఖర్, జావీద్, నరేందర్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధం ప్రపంచ మానవ జీవనానికి మంచి మార్గం



నవతెలంగాణ-ఝరాసంగం

బౌద్ధం ప్రపంచ మానవ జీవనానికి మంచి మార్గం అని బుద్ధుని బోధనాల్లో త్రీ శరణాలు, పంచశీల, అష్టాంగ మార్గాలు, దశ పరిమితులు ప్రపంచ మానవ జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సమతా సైనిక్ దళ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని పొట్టిపల్లిలో ప్రపంచ పంచశీల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బౌద్ధ జెండాలోని రంగులు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ.. నీలం : బౌద్ధమతంలో ప్రేమ, దయ యొక్క భావనను సూచిస్తుందన్నారు. పసుపు : మధ్యే మార్గాన్ని సూచిస్తుందన్నారు. ఎరుపు: సాధన, జ్ఞానం,ధర్మం,అదృష్టం తో పాటు,గౌరవాన్ని సూచిస్తుందని.. తెలుపు : సమయం లేదా స్థలంతో సంబంధం లేకుండా ధర్మం ఎల్లప్పుడూ ఉంటుందని, స్వచ్ఛత, విముక్తిని సూచిస్తుందన్నారు. అలాగే ఆరెంజ్: జ్ఞానం, బలం, గౌరవాన్ని సూచిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇస్నూరం గుండయ్య, రాజోలి మచ్చేందర్, శ్రీధర్, శ్రీకాంత్, అరవింద్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో ఆక్సిజన్ పార్క్ ఏర్పాటు పట్ల ప్రజల హర్షం






నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ పట్టణంలో ఆక్సిజన్ పార్క్ ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు, ప్రజలు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రతీ సెలవు దినంలో ఈ పార్క్ సందర్శకుల తాకిడి పెరుగుతున్నది. కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో కాసేపు సేదతీరు తున్నారు. ఆటాపాటల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలతో చిన్నపిల్లలు సందడిగా గడపుతున్నారు. ఆరోగ్యంతో పాటు ఆనందం కూడా వస్తుండడంతో చాలామంది పార్క్ రావడానికి ఇష్టపడుతున్నారు. సీనియర్ సిటిజన్లు కాసేపు నడిచి స్నేహితులతో ముచ్చట్లు పెడుతున్నారు. పార్క్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరూ.. అద్భుతంగా సదు పాయాలు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

నవతెలంగాణ 3
మెదక్
సోమవారం 09 జనవరి 2023



కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి కోరారు. ఆదివారం మనోహరాబాద్ మండలంలోని రామాయిపల్లిలో ఎలక్షన్‌రెడ్డి కంటి వెలుగు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా ప్రజల సంరక్షణ కోసం అహర్నిషలు సీఎం కేసీఆర్ కష్టపడిపని చేస్తున్నారని పేర్కొనారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ హజరవుతున్నారని వైద్యారోగ్య శాఖ అధికారులు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎలక్షన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పొట్టొల్ల వెంకట్‌గౌడ్, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాళికా మాత జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బండారి గంగాధర్

ఆలయ నిర్మాణానికి నిధులు సమకూరుస్తా



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామ శివారులో శ్రీ కాళికా మాత జాతర ఉత్సవాలు ఆదివారం పీఠాధిపతులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఘ సేవకులు, సేవారత్న అవార్డు గ్రహీత, శివంపేట మండల టీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, లింగాపూర్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, పెద్దపులి సతీష్, సంతోష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు గంగాధర్ మాట్లాడారు. జలాల్పూర్ గ్రామంలో కాళికామాత విగ్రహాన్ని భారీ ఎత్తున నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణానికి నిధులు సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆలయ నిర్వాహకులు, పీఠాధిపతితో పాటు సత్యనారాయణ బండారి గంగాధర్‌ను శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సంఘ సేవకురాలు ముక్తాబాయి, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పెద్ద గోట్టి ముక్కుల గ్రామంలో పలు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు, పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మధుసూదన్ రెడ్డి భార్య హారతి రెడ్డి బ్రెయిన్ ట్యూమర్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ మహేష్ గుప్తా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్దార్, తాటి కృష్ణ, వడ్ల యాదగిరి, కిష్టయ్యలు మరణించడంతో వారి కుటుంబాలను జెడ్పీటీసీ మహేష్ గుప్తా పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు, అదేవిధంగా మండల కేంద్రమైన శివంపేటలో నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు మంగలి రాములు ఆకస్మికంగా మృతి చెందడంతో రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, చంద్రకళ శ్రీశైలం, ఉప సర్పంచ్ నవీన్, మాజీ ఎంపీటీసీ మహేష్ గౌడ్, నాయకులు వీరేశం, ఆంజనేయులు, పోచ్చా గౌడ్, గౌరీ శంకర్, ఖదీర్ తదితరులు ఉన్నారు,

247వ వారం స్వచ్ఛభారత్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా నేచర్ ఐకాన్ యూత్ చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం 247వ వరానికి చేరుకుంది. గత 247 వారాలు చేపడుతున్న స్వఛ్ఛ భారత్‌లో బాగంగా గ్రామంలోని 8వ వార్డులో నేచర్ ఐకాన్ యూత్‌తో పాటు చిన్నారులు సైతం స్వచ్ఛబారత్‌లో పాల్గొని పరిశుభ్రతను చేపట్టారు. వీధిలో ప్లాస్టిక్ కవర్లను అధికంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అలాగే గ్రామంలోని వీధులలో తిరగుతూ నేటి పరిశుభ్రే రేపటి మన ఆరోగ్యం అనే అంశంపై ప్రజలకు అర్థమయ్యే విదంగా అవగాహన కల్పించారు. గ్రామంలో నేచర్ ఐకాన్ చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. యువతతో పాటు చిన్నారులు సైతం స్వఛ్చా భారత్‌లో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్యుత్‌ఘాతంతో రైతు నర్సింలు మృతి



నవతెలంగాణ-హవెలిఘనపూర్

వ్యవసాయ పొలంలో పశువుల మేత కోసం పచ్చి గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు స్టాటర్ డబ్బాలో ఉన్న వైరు తగిలి ఓ రైతు మృతి చెందారు. ఎఎస్ఐ సమీఉద్దీన్, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హవేలి ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి నరసింహులు (54) ఆదివారం ఉదయం పశువులకు మేత కొరకు పచ్చి గడ్డి తన వ్యవసాయ బోరు వద్ద ఉన్న పొలంలో తీసుకు వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో పక్క పొలంలో పనిచేస్తున్న మరో వ్యక్తి చూసి విద్యుత్ ఘాతాకానికి గురై నరసింహులు కింద పడిపోవడాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. నరసింహులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ సమీఉద్దీన్ తెలిపారు. మెదక్ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నినిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆయన తెలిపారు.


నేడు మంత్రి హరీష్‌రావ్ రాక



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావ్ తూప్రాన్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్టు తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ శివారులో గల టోల్ ప్లాజా వద్ద నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా ఉదయం 10.30 గంటలకు తూప్రాన్ మున్సిపల్‌లో గ్రీన్ మార్కెట్‌ను, 10.45 గంటలకు తూప్రాన్ మున్సిపల్‌లో అంతర్గత డ్రైన్ పనులకు, 11 గంటలకు మండలంలోని మల్కాపూర్‌లో నూత నంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనం, యూత్ బిల్డింగ్, మహిళా భవనం, కమ్యునిటీ హలు ప్రారంభంతో పాటు మల్కాపూర్ నుంచి యావాపూర్ వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు శంఖుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమం, సభ తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మనోహరాబాద్‌లో జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని పార్టీ అధ్యక్షులు బాబుల్‌రెడ్డి కోరారు.

సామూహిక యోగా సాధన



నవతెలంగాణ-సిద్దిపేట

వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో కోమటి చెరువు కట్టపై సామూహిక యోగా సాధన నిర్వహించారు. దాదాపు 50 మంది యోగా సాధకులు సాధన చేశారు. వీరికి యోగా శిక్షకులు తోట సతీష్-సంధ్య ఆసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ఏరోబిక్స్ చేపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యోగాధ్యాన పరిషత్ మెంబర్, వ్యాస మహర్షి యోగా సొసైటీ ప్రధాన కార్యదర్శి తోట సతీష్, వ్యాసమహర్షి యోగా సొసైటీ ఉపాధ్యక్షులు రాజమల్లు, మెంబర్లు లింగమూర్తి, స్వామి, సురేష్, రామరాజు, వేణు, కవితా రావు, మహిపాల్ రెడ్డి, జయ, యాసాల శ్రీనివాస్, కిరణ్ కుమార్, సాయి, అనిత తదితరులు పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు బాధిత రైతులకు అండగా ఉంటాం



• టీపీసీసీ రాష్ట్ర నాయకులు అంజనేయులు గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్

రైతుల పంట భూముల నుంచి కాకుండా ప్రభుత్వ భూముల నుంచి రింగ్ రోడ్డు సర్వే నిర్వహించాలని , రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటామని టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం రెడ్డిపల్లి గ్రామం సమీపంలో రింగురోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర నాయకులు అంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రింగ్ రోడ్డు మాకొద్దు మా భూములు మాకు కావాలి, ప్రాణాలైనా అర్పిస్తాం మా భూములు కాపాడుకుంటాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో రింగ్‌రోడ్ అలైన్‌మెంట్లు, మార్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ముందుగా పెద్ద చింతకుంట గ్రామం నుంచి సర్వేలు నిర్వహించగా తిరిగి మళ్ళీ రెడ్డిపల్లి గ్రామం నుంచి రింగురోడ్ సర్వేలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు, రెడ్డిపల్లి గ్రామంలోని చెరువు మధ్యలో నుంచి సర్వే నిర్వహించారు దీంతో రెడ్డి పల్లి గ్రామస్తులు పంట భూములు చాలా వరకు కోల్పోతున్నారన్నారు. ఎకరా, అర ఎకర భూములు ఉన్న పేద రైతులే ఎక్కువగా ఉన్నారన్నారు. ఉన్న ఎకరా, అర ఎకరా భూములు కోల్పోతే వారు ఎలా బతుకుతారన్నారు. దీంతో రైతులు రెండు పంటలు పండే భూముల నుంచి సర్వేలు చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు, భూసేకరణ ముందు గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించకుండా పరిహారం ఎంత ఇస్తారు , భూమికి బదులు భూమి ఇస్తారో తెలుసుకోకుండా ఆకస్మాత్తుగా సర్వేలు నిర్వహించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధ్యమైనంతవరకు రైతుల భూములు పోకుండా ప్రభుత్వ భూముల నుంచి సర్వేలు నిర్వహించాలన్నారు. కొంతవరకు భూములు ఉన్న రైతులు వాటిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారన్నారు. పేద ప్రజల పొట్ట కొట్టి ప్రభుత్వం ఎవరి కోసం ఈ రింగ్‌రోడ్డు వేస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. ఈ భూములు కాపాడుకోవడం కోసం తమ ప్రాణాలైనా వదులుకుంటామని రైతులు తెగేసి చెప్పారు. ఈ రైతులకు న్యాయం అయ్యేవరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, భూమా గౌడ్, గుడ్డి నిరంజన్ గౌడ్, ఎస్ కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కుర్మరాజు, గుడ్డి దశరథ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గుడ్డి మల్లేశం, నాగభూషణం, నక్క ప్రభాకర్, నక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

1989-90 పూర్వ విద్యార్థుల సమ్మేళనం





నవతెలంగాణ-నిజాంపేట

1989-90వ బ్యాచ్‌కు చెందిన నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం రేణుక ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆనాడు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారికి వస్త్రాలను బహూకరించారు. ఉపాధ్యాయులు బాలయ్య టీచర్ బ్రహ్మయ్య, తిరుమల రావు, జనార్దన్ రెడ్డి, సత్యానందం, రాజిరెడ్డి చదువులు నేర్పిన గురువుల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా ఒకరినొకరు పలకరించుకొని పులకించిపోయారు. గురు దంపతులకు పూల దండలు వేసి ఒక షష్టిపూర్తి పండగ లాగా నిర్వహించారు. పీఈటీ, సత్య నందం సతీమణి కమల మాట్లాడుతూ తాను నిజాంపేట గ్రామంలో హెల్త్ అసిస్టెంట్‌గా అపాయింట్‌మెంట్ అయినప్పుడు ఈ గ్రామ ప్రజలతో నాకు ఎంతో అవినాభావ సంబంధాలు ఉండేటివన్నారు. ఇంటింటికి తిరుగుతూ గర్భిణీ స్త్రీలకు చిన్నపిల్లలకు ఇంజక్షన్లు ఇచ్చే సమయంలో ప్రతి గల్లీలోని మహిళలు ఆప్యాయంగా పలకరించేవారన్నారు. తనకు అన్నం పెట్టిన నిజాంపేట గ్రామ ప్రజలను తాను ఎన్నటికి మరిచిపోలేనని గుర్తు చేసుకున్నారు. అప్పటి విద్యార్థి రామ్మోహన్ శాస్త్రి మాట్లాడుతూ గురువులు నేర్పిన విద్యాబోధన వల్ల తాము ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామన్నారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాత్రిక శివలింగం, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎస్ రమేష్, ఎదుగని రవి, జిట్టిరమేష్, వై.శ్రీనివాసచారి, నంద్యాల బాల్‌రెడ్డి, చంద్రశేఖర్, చెరివిరాల వెంకటేశం, నరేష్, విశ్వనాథం, రజని, వెంకటమ్మ, పద్మ, సుజాత, శ్రీదేవి పాల్గొన్నారు.

ఏఐ బేస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయ్ సేవా సంఘం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఏఐ బేస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డికి బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ఆహార సంస్థ ఐదు రాష్ట్రాల జనరల్ మేనేజర్ చత్రు నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, టీఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చాంది రామ్, ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, గౌరవ అధ్యక్షులు కిషన్, అసోసియేట్ అధ్యక్షులు తారా సింగ్, కోశాధికారి చరణ్ సింగ్, ఉద్యోగులు రతన్, మదన్, విజయ్ సింగ్, రవీందర్, రమేష్, చక్రుసింగ్, భీమ్లా, రామ్ సింగ్, దీప్లా, కళా రాములు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

13,14 తేదీల్లో టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర 5వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలో ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా టీఎస్‌యూటీఎఫ్ పధాన కార్యదర్శి బి.సాయిలు పేర్కొన్నారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలలో మెరుగైన సౌకర్యాలు ఏర్పడతాయని ఆశించిన సాకారం కాలేదన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మహాసభల్లో తీర్మానించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వై జ్ఞాన మంజరి, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి. అరుణ శ్రీ, సిహెచ్.కృష్ణంరాజు నాయకులు సింహాచలం, జగన్మోహన్, విజయానంద్, పి.భాస్కర్, నరేందర్, కృష్ణ, శ్యాం ప్రసాద్, పి. అంజయ్య, మనోహర్, బదిరుద్దీన్, రాజేశ్వరి, మాధవి, బి. కిష్టయ్య పాల్గొన్నారు.

సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జడ్జీలు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని సబ్ జైలును ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రిమాండ్ ఖైదీల వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ చార్జిషీట్లు, ఏడాదిగా జైలులో ఉంటున్న ఖైదీల వివరాలు జైలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు సకాలంలో అందించాల్సిన న్యాయసహాయాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందిస్తామని, న్యాయవాదిని పెట్టుకోలేని వారు ఉంటే దరఖాస్తు చేస్తే ఉచిత న్యాయసహాయం అందిస్తామని తెలిపారు. సెల్‌ఫోన్, ఇతర దొంగతనాలు చేసి రిమాండ్‌లో ఉన్న ఖైదీలతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలులో మొత్తం 25 మంది ఖైదీలు ఉన్నారని, ఇందులో కొందరికి బెయిల్ వచ్చినా సరైన ష్యూరిటి లేక విడుదల కావడం లేదనే విషయాన్ని సిబ్బంది జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వివరించారు. ట్రయల్ దశలో కేసులను త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఖైదీలకు అందుతున్న వైద్యం, వసతులను పరిశీలించారు. ఖైదీలకు సరఫరా అవుతున్న తాగునీటిని పరిశీలించారు. అనంతరం జైలు పరిసరాలను, వంట గదిని, సరుకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి స్వాతి రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

హాస్టల్లో స్థానికంగా ఉండే వార్డెన్ లేకపోవడం, విద్యార్థులు 30 మంది ఉంటే 72 మంది తిన్నారని అటెండెన్స్ వేసిన బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్ వార్డెన్ రంగారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ ప్రభుత్వ అధికారులను కోరారు. ఆదివారం ఆకస్మాత్తుగా మధ్యాహ్న భోజన సమయంలో హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా హాస్టల్ గురించి తెలుసుకుందామని ఫోన్ చేసినప్పుడు ఏ ఒక్క సారి కూడా ఫోన్ లిఫ్ట్ చేయలేదన్నారు. విద్యార్థుల రూముల్లో సరిపడే లైట్లు, ఫ్యానులు లేవన్నారు. ఉన్నతాధికారులు హాస్టల్‌ను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంతోష్, వంశీ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను సందర్శించిన జెడ్పీటీసీ మహేష్ గుప్తా





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఎన్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ టీం జట్టు నర్సాపూర్ జట్ల మధ్య పోటీ జరుగగా ఈ మ్యాచ్‌ను తిలకించారు, అనంతరం మొదటి మ్యాచ్‌లో రుస్తుంపేట్ టీం క్రీడాకారుడు రమేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించడంతో నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్ తో కలిసి జెడ్పీటీసీ మహేష్ గుప్తా, రమేష్‌కు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పోచాగౌడ్, కొండల్, తదితరులు ఉన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న భక్తులు





నవతెలంగాణ -పాపన్నపేట

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత సన్నిధిలో ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఏడుపాయలకు చేరుకున్న భక్తులు ముందుగా మంజీర నదిలోని వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి కోడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించి అమ్మవారి దీవెనలు అందుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ చైర్మన్ బాలాగౌడ్, సారా శ్రీనివాస్, ఆలయ సిబ్బంది సూర్య, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, రవి, వీర్ కుమార్, వరుణాచారి, నర్సింలు తదితరులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు శంకర శర్మ పార్తివశర్మ, రాముశర్మ, రాజశేఖర్ శర్మ, తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలాఉండగా ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై విజయ్ కుమార్ తమ సిబ్బందితో తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

ఘనంగా లక్ష్మినృసింహ స్వామి కళ్యాణోత్సవం

• పట్టు వస్త్రాలను సమర్పించిన సర్పంచ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ కాళ్ళాకల్‌లో స్వయంభు లక్ష్మి నృసింహస్వామి కళ్యాణోత్సవం కార్యక్రమం సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మినృసింహ స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే గ్రామ ప్రజలు దేవాలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. గ్రామ సర్పంచ్. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. సర్పంచ్ దంపతులు ఎంపీటీసీ నత్తి లావణ్యతో పాటు, గ్రామ మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్సీ కాళీదాసన్ దంపతులు పాల్గొనగా వేద పండితులు స్వామి వారి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలంతా స్నేహ వాతావరణంలో వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, నాయకులు పంజా భిక్షపతి, రంగాయిపల్లి సర్పంచ్ నాగభూషణంలు పాల్గొన్నారు. దేవాలయానికి కాళ్ళాకల్ నుంచే కాక ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

23 నుంచి గడప గడపన కాంగ్రెస్ పాదయాత్ర

• దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

నియోజకవర్గంలో ఈ నెల 23 నుంచి గడప గడపన కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ప్రారంభిస్తామని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్ద మాసన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట, బండారుపల్లి గ్రామా లకు చెందిన వివిధ పార్టీల యువకులు, నాయకులు, కార్యకర్తలు సుమారు 50 మందిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. కార్యకర్తలే పార్టీకి పంచప్రాణాలని, ప్రతి కార్యకర్త నాయకుడై క్షేత్ర స్థాయిలో పని చేసి పార్టీని పటిష్టపరిచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ నెల 23 నుంచి మండలంలోని పెద్ద మసాన్ పల్లి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడపకు పాదయాత్ర చేపడతామన్నారు. పాదయాత్ర పూర్తి అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, టీపీసీసీ ఫిషర్ మెన్ ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, మహిపాల్ రెడ్డి, కొంగరి నర్సింలు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సింగరాళ్ల మల్లన్న జాతర ఉత్సవాలు





నవతెలంగాణ-తొగుట

అంగరంగ వైభవంగా సింగరాళ్ల మల్లన్న జాతర ముగిసింది. ఆదివారం మండలంలోని జప్తి లింగా రెడ్డి పల్లి గ్రామ సమీపంలో గల సింగరాళ్ల మల్లన్న జాతర గ్రామ ప్రజలు బోనాలు, సాయంత్రం బండ్ల ఊరేగింపుతో కన్నుల పండుగగా ఉత్సవాలతో ముగిసాయి. ఈ ఉత్సవాలను చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ సిలివేరి జ్యోతి మల్లారెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మురికి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-చిన్నకోడూరు

చిన్నకోడూరు గ్రామంలో మురికి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు సర్పంచ్ కామని ఉమేష్ చంద్ర తెలిపారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేయగా రూ.20 లక్షల ప్రొసీడింగ్ కాపీని మంత్రి హరీశ్ చిన్నకోడూరు సర్పంచ్ ఉమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఉమేష్ మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లు ఇట్టబోయిన శ్రీనివాస్, పానుగంటి శారద రమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ బండా ప్రకాష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ-రాయపోల్

నూతన 2023 సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం లను ఆదివారం రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు దమ్ముగారి కనకయ్య, రాయపోల్ మాజీ సర్పంచ్ సింగరబోయిన స్వామి వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి 2023 నూతన సంవత్సర సందర్భంగా అన్ని శుభాలు కలగాలని, రాష్ట్రం మరింత అభివృద్ధిలో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ జాతీయస్థాయిలో బలమైన శక్తిగా ఎదగడానికి కలిసికట్టుగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేద్దామన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై తిరిగి గులాబీ జెండా ఎగురవేయడానికి మేమంతా శక్తివంతం లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు.



పేదింటి ఆడబిడ్డ పెళ్లిళ్లకు పెద్దన్న కేసీఆర్ సారు..

రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్న మన కేసీఆర్ సారు అని, కళ్యాణలక్ష్మీతో పేదల ఇంటిలో కళ్యాణకాంతులు విరజిమ్ముతున్నాయని, మీకు ఉదయం లక్ష్మిగా ప్రభుత్వం నుంచి సాయం అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట అర్బన్-138, సిద్దిపేట రూరల్ 51 లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెళ్లి పెట్టుకున్న పిల్ల తల్లికే బాధ తెలుసునని, ఆ బాధలను గ్రహించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం తరుపున కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ పేరిట రూ.లక్ష 116 అందించి అండగా నిలుస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలు ఏనాడైనా ఇలాంటి సంక్షేమ పథకాలు ఇచ్చిన దాఖలాలు లేవని గత ప్రభుత్వాల తీరును విమర్శించారు. సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయివేటు, ప్రయివేటు ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు చేయించాలని, సిజేరియన్ చేయడంతో తల్లీబిడ్డలకు ఆరోగ్యం క్షీణిస్తోందని అవగాహన కల్పించాలని సూచించారు.

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చింతమడక, జక్కాపూర్, పట్టణంలోని 13వ వార్డులోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు శనివారం ఇన్సూరెన్స్ చెక్కులను మంత్రి అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే ప్రమాదంలో మృతి చెందిన 41 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఇన్సూరెన్స్ ద్వారా రూ.82 లక్షల ఆర్థిక సాయం అందజేసినట్టు మంత్రి తెలిపారు. చింతమడక గ్రామానికి చెందిన బైరి ఎల్లారెడ్డి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ఆతడి భార్య బైరి పద్మకు రూ.2 లక్షలు, జక్కాపూర్ గ్రామానికి చెందిన గాంధారి రవి విద్యుత్ షాక్ తో మృతి చెందగా ఆతని భార్య జ్యోతికి రూ.2 లక్షలు, పట్టణంలోని 13వ వార్డు కుందారం బాలయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందగా అతడి భార్య కుందారం కనకవ్వకు రూ.2 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ ద్వారా రూ.6 లక్షల సాయం అందించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




నవ తెలంగాణ-సిద్దిపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిద్దిపేట వాసవీక్లబ్, వనితాక్లబ్, యూత్ క్లబ్, రైస్ మిల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్టు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రైస్ మిల్ భవనంలో దాదాపు 50 మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతగా పేరిణి డాన్స్ అకాడమీ నిర్వాహకులు భవాని, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ స్వాతి వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు కన్సోలేషన్ బహుమతులు, ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ మల్లిపుల్ ఉపాధ్యక్షుడు కొర్విపాడ రాజేందర్, కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ పుల్లూరి శివకుమార్, సెక్రటరీ మంకాల శ్రీనివాస్, జిల్లా నాయకులు శివ్వ శ్రీనివాస్, తడకమడ్ల శంకరయ్య, పుల్లూరి శంకర్, నేతి వేణు కుమార్, పుల్లూరి శ్రీనివాస్, అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అర్తపల్లి హరికిరణ్, సెక్రటరీ చకిలం రవి, కొమరెల్లి కల్పన, కోశాధికారి బురుగు వేణుగోపాల్, భూమి రాజు, పి ఆర్ ఓ అయిత శరత్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, తిమ్మిశెట్టి వీరేశం, పుల్లూరి సుష్మ, మర్యాల వాణి తదితరులు పాల్గొన్నారు.

రుద్రేశ్వరాలయంలో శత రుద్రాభిషేకం

నవతెలంగాణ-కొండపాక

కొండపాకలోని రుద్రేశ్వర ఆలయంలో ఆదివారం మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రేశ్వరాలయ ట్రస్టు ప్రధాన కార్యదర్శి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్ట్ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



నిధుల మంజూరు కోసం ఎమ్మెల్సీకి వినతి

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్‌ను సర్పంచ్ కొండపాక భిక్షపతి ఆదివారం హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్‌లోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. అంతకుముందు సర్పంచ్ ఎమ్మెల్సీకి పుష్ప గుచ్ఛం అందజేశారు.



చిరుత పులి కలకలం



నవతెలంగాణ-మునిపల్లి

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామ శివారులో చిరుత పులి సంచరిస్తున్నట్టు, అటవీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టాలని స్థానిక సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులో వైరల్‌గా మారింది. దీంతో స్థానిక ప్రజల్లో కలకలం రేగింది. సంబంధిత శాఖ అధికారులు హెచ్చరికలు చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా రాత్రిపూట వెళ్లకుండా గ్రూపులుగా వెళ్లాలని సూచిస్తున్నట్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

దళిత కుటుంబాలలో.. బంధు వెలుగులు

- పేద కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాలు





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం వల్ల దళిత కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి. గతంలో ఏ పని చేయాలో అర్థం కాని పరిస్థితులలో పెట్టుబడి లేక దళిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడ్డాయి. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.10 లక్షలతో వ్యాపారాలు, వాహనాలు కొనుగోళ్లు, పాడి పశువులు ఇతరత్రా వ్యాపారాలు చేసుకుంటూ ఆదాయాన్ని పొందుతున్నారు. నైపుణ్యం కలిగిన పథకాన్ని ఎంచుకున్న దళిత కుటుంబాల జీవితాల్లో దళిత బంధు వెలుగు నింపింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకం మండలానికి ఒక గ్రామంలో 100% దళితులకు దళిత బంధు పథకాన్ని అమలు చేశారు. హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని తోటపల్లి, పోతారం జె గ్రామాలను ఎంపిక చేశారు. పోతారం జె గ్రామంలో 38 మంది కుటుంబాలకు వివిధ రకాల రుణాలను అందించారు. తోటపల్లి గ్రామంలో వంద శాతం దళిత కుటుంబాలకు దళిత బంధు అందజేశారు. కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలోని 40 మంది లబ్దిదారులకు వ్యవసాయానికి ట్రాక్టర్లు, డైరీ ఫామ్ లు, సెంట్రింగ్, ఆటోలు, సిమెంట్ షాపులను మంజూరు చేశారు. గ్రామాలలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలను అందించారు. దళిత బంధు పథకం పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరడంతో పాటు దళిత కుటుంబాలలో ఎన్నో మార్పులు కలిగించింది. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం చేపట్టిన దళిత బంధు పథకం ఇంకా మరెన్నో కుటుంబాల స్థితిగతులను మార్చనుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకంపై దళితులు, దళిత సంఘాల నాయకులు హర్షిస్తున్నారు.

దళిత బంధు మా కుటుంబానికి ఎంతో అండ

కొడముంజ రమేష్



ప్రభుత్వం ఇచ్చిన దళిత బంధు పథకంలో సిమెంటు షాప్ ఏర్పాటు చేసుకున్న. ప్రభుత్వ ఇచ్చిన రూ.10 లక్షలు మా కుటుంబానికి అండగా నిలిచింది. సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు మేము ఎంతో రుణపడి ఉన్నాం.

దళిత బంధుతో దళితులకు న్యాయం

తోటపల్లి సర్పంచ్ పొలవేణి లత సంపత్



రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇస్తున్న దళిత బంధుతో దళిత కుటుంబాలకు న్యాయ జరుగుతుంది. తోటపల్లి గ్రామంలో ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలతో వివిధ రకాల సెంట్రింగ్, వ్యవసాయానికి ట్రాక్టర్లు, డైరీ ఫామ్‌లను అందించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో గ్రామంలో 100% దళితులకు దళిత బంధు అందించాం.

దళిత బంధుతో పేద కుటుంబాలలో మార్పులు

కదివేద సుశీల, సర్పంచ్ పోతారం జె



దళిత బంధు పథకంతో కుటుంబాలలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రతిరోజు కూలి పనికి పోతేగాని పూట గడవని కుటుంబాలలో దళిత బంధు అండగా నిలిచింది. 42 మంది లబ్దిదారులు వాహనాలు, షాపులు, డెకరేషన్, చాలా రకాల యూనిట్లలో ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకం పేద బతుకులలో మార్పులు కలిగించింది.

ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వం అండ

హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్



దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా అండగా నిలుస్తుంది. కూలి పని చేస్తే గాని పూటగడవని కుటుంబాలకు భరోసా కల్పించింది. సీఎం కేసీఆర్ పేదల బతుకుల మార్పుకున్న మహోన్నత వ్యక్తి. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేస్తున్నారు. హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే సతీష్ కుమార్ అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాల అమలుకు ఎంతో కృషి చేస్తున్నారు.

జిన్నింగ్ మిల్లులు వెలవెల

- మూతపడుతున్న మిల్లులు
- ఇబ్బందుల్లో రైతులు



నవతెలంగాణ-గజ్వేల్

పత్తి లారీలు, డీసీఎంలతో కళకళలాడిన జిన్నింగ్ మిల్లులు ప్రస్తుతం కొనుగోలు లేకపోవడంతో వెలవెలబోతున్నాయి. మరికొన్ని మూతపడ్డాయి. ఇంకొన్ని నడపలేక నడుపుతున్నామని లబోదిబోమంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సుమారు రెండు నెలల క్రితం పత్తి ధరలు ఆకాశాన్నంటిన తర్వాత ధర పడిపోతోంది. పత్తి కొనుగోలులో సంక్షోభం నెలకొన్నది. గత సంవత్సరంతో పోల్చితే 25 శాతం కూడా క్రయవిక్రయాలు జరగలేదు. సుమారు రెండు నెలల క్రితం క్వింటాల్ పత్తి రూ.పది వేల వరకు ధర పలకగా, ప్రస్తుతం రూ.7 వేల నుంచి రూ.7,400 వరకు మాత్రమే ధర పలుకుతోంది. ఓ పక్క రైతులు, మరోపక్క జిన్నింగ్ మిల్లుల యజమానులు అయోమయానికి గురవుతున్నారు. పత్తి ఏ స్థాయికి పెరుగుతుందో, దిగుతుందో తెలియటం లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు లక్షల 50 ఎకరాలపైగా పత్తి సాగు చేశారు. అతివృష్టి కారణంగా అపార నష్టం జరిగింది. దీని మూలంగా ఉమ్మడి జిల్లా పరిధిలో ఎకరాకు 10 క్వింటాళ్లపైగా ఉత్పత్తులు వస్తాయని అంచనా వేసుకున్నారు. ప్రభుత్వం పత్తి నాణ్యమైన రకానికి రూ.6,390 మద్దతు ధర ప్రకటించింది. సీజన్ ప్రారంభ దశలోనే బహిరంగ మార్కెట్లో మద్దతు మించి రైతుకు రేటు వచ్చింది. రూ.9,950 వరకు ధర పలికింది. దీంతో రైతులు, మరోపక్క జిన్నింగ్ మిల్లుల యజమానులు కొంత సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత ధరలు తగ్గుతూ రూ.3 వేల వరకు తగ్గింది. ముందు మురిపించిన పత్తి ధరలు తగ్గుతున్నాయి. దీంతో రైతులు పత్తిని ఇంటి వద్దనే నిల్వ చేసుకుంటున్నారు. ఈ కారణంగా జిన్నింగ్ మిల్లులకు పత్తి కొనుగోళ్లు పూర్తిగా మార్కెట్లో తగ్గిపోయాయి. పత్తి ఉత్పత్తిలో ఇప్పటికే 70 శాతం కొనుగోలు జరగాల్సి ఉండగా గత ఏడాది పోలిస్తే 25 శాతానికి మించలేదు. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, చిన్నకోడూర్, గజ్వేల్, దౌల్తాబాద్, రాయపోల్, జగదేవపూర్, మర్కుక్ తదితర మండలాల్లో 1.45 లక్షల క్వింటాళ్లను కొనుగోలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, జోగిపేట, వట్పల్లి, నారాయణఖేడ్ తదితర ప్రాంతంలో 1.12 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేశారు. గత ఏడాది డిసెంబర్ చివరి నాటికి సిద్దిపేట జిల్లాలో సుమారు 5 లక్షల క్వింటాళ్ల వరకు కొనుగోలు 70 శాతం క్రయ విక్రయాలు జరిగాయి. సంగారెడ్డి జిల్లాలో 5.14 లక్షల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేశారు. ప్రస్తుతం గజ్వేల్ మార్కెట్లో పత్తి క్వింటాలుకు రూ.7.400 ధర పలుకుతోంది. పత్తి ధర తగ్గడానికి గింజలు, క్యాండీ ధర పడిపోవడంతో పత్తి మిల్లు యజమానులు పేర్కొంటున్నారు. పత్తి గింజలు కుంటలకు రూ.3.850 పలికితే ప్రస్తుతం రూ.3.500 ధర పలుకుతుంది. జిమ్మింగ్ తర్వాత 356 కిలోల బరువు ఉండే క్యాండీ ధర రోజుల క్రితం రూ.71 వేలు పలికితే ప్రస్తుతం రూ.65 వేలకు పడిపోయిందని మిల్లు యజమానులు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 45 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఇందులో సిద్దిపేటలో 26, సంగారెడ్డిలో 19 ఉన్నాయి. అన్ని మిల్లుల పరిస్థితి ఇదే దుస్థితి ఉందని నిర్వాహకులు అంటున్నారు. ఇదే సమయంలో ప్రతిరోజు ఒక మిల్లులో వెయ్యి నుంచి 1,500 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసేవారు. ఇదిలా ఉండగా ఒక్కో మిల్లులో 75 మంది కూలీలు, హమాలీలు ఉపాధి పొందేవారు. మహారాష్ట్ర, కర్ణాటక, బీహార్, ఛత్తీస్‌ఘడ్, తదితర రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం తెలంగాణకు వచ్చే కార్మికులు, కూలీలు ప్రస్తుతం కనీస కాయ కష్టం లేక అద్దె కూలీలుగా ఇక్కడనే ఇచ్చిన కూలీలు తీసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఏదేమైనా పత్తి జిన్నింగ్ మిల్లుల నిర్వహణ కష్టతరంగా మారిందని మరో బిజినెస్ కు మారవాల్సిందేనని వెతుకులాటలో పడ్డారు.

పత్తిని ప్రభుత్వ కొనుగోలు చేయాలి



పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేయాలి. మద్దతు ధర ఇవ్వాలి. పత్తి పంటపై ఆధారపడ్డ రైతులు అతివృష్టితో లక్షల రూపాయలు నష్టపోయారు. ఆలాంటి వారిని ప్రభుత్వం ఆదుకుని పరిహారం ఇవ్వాలి. పత్తి ధరలు పడిపోవడంతో జిన్నింగ్ మిల్లులు కూడా నడవలేకపోతున్నాయి. ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోవాలి.

- రంగారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

పత్తి రైతులను ఆదుకోవాలి



పత్తిని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. అతివృష్టితో పత్తి రైతులు నష్టపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎకరాకు రూ.7 వేల పరిహారం ఇవ్వాలి. రాయపోల్ మండలంలో పత్తిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈసారి నష్టాలే వస్తున్నాయి.

- నరసింహారెడ్డి, రాయపోల్ రైతు

అనుమతులు లేకుండా నిర్మాణాలు

- అనుమతి ఒకటి నిర్మాణం మరొకటి
- సిబ్బంది కొరతతో నిర్మాణాల పరిశీలన సమస్యలు

నవ తెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు, నిర్మాణాల కోసం తీసుకున్న అనుమతులు ఒకటి... నిర్మాణాలు మరొకటిగా జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలో సిద్దిపేట పట్టణం అన్నింటా ఆదర్శంగా నిలుస్తున్నది. నిర్మాణాల విషయానికి వస్తే ఇష్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే వారే లేరని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ శాఖలో అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇలా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. 'మా వార్డులో అక్రమ నిర్మాణం జరుగుతుంది... అపించండని మున్సిపల్ అధికారులను చెబుతున్నప్పటికీ ఆపేవారు లేకుండా పోయారు' అని స్థానికులు ఆరోపిస్తున్నారు. నర్సాపూర్ చౌరస్తా వద్ద అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని, కొత్త బస్టాండ్ వద్ద ఉన్న బ్రిడ్జి సమీపంలో నాలుకు బఫర్ జోన్ ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపడుతున్న నిర్మాణంలో స్థలాన్ని వదిలి నిర్మాణం చేపడుతున్నారో లేదో తెలవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మచ్చుతునకలు మాత్రమేనని వాపోతున్నారు.

టౌన్ ప్లానింగ్ శాఖలో కొరత

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తున్నది. అధికారులు లేకపోవడం వలన పట్టణంలో ఇష్టారీతిగా నిర్మాణాలు జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ శాఖలో టీపీఓ, టీపీఎస్, టీపీబీఓ, చైన్‌మెన్‌లు ఉంటారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతంలో నిర్మాణాల కొలతలు, నిబంధనల ప్రకారం నిర్మాణం చేస్తున్నారో లేదో ఉన్నతాధికారులందరూ పర్యవేక్షిస్తుంటారు. నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టకపోతే వాటిని కూల్చివేయడం చేస్తుంటారు. టీపీఓ టౌన్ ప్లానింగ్ శాఖకు అధిపతిగా ఉంటూ, సిబ్బందితో పని చేయించడం, నిర్మాణాలను తనిఖీలు చేయించడం, పరిశీలించడం చేస్తుంటారు. టీపీఓ ఉద్యోగం ఖాళీగా ఉండటంతో కరీంనగర్‌లో ఉన్న టీపీఓకు బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి ఆన్‌లైన్‌లో నిర్మాణ దరఖాస్తులను పరిశీలిస్తూ... అనుమతులు ఇస్తున్నారు. టీపీఎస్ అధికారులు ఇద్దరూ ఉండగా, వీరిలో ఒకరు సోమవారం, మంగళవారం మాత్రమే పని చేస్తారు. మరో అధికారి శుక్రవారం, శనివారం పని చేస్తారు. బుధవారం, గురువారం దరఖాస్తులను చూసే అధికారులే ఉండరు. నలుగురు ఉండాల్సిన టీపీబీఓలు నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కింది స్థాయిలో ఇళ్ల నిర్మాణాలను చూడాల్సిన టీపీబీఓలు లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఐదుగురు చైన్ మేన్లు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో పనిచేస్తున్నారు. ఇదేవిధంగా ఉంటుందేమో సిద్దిపేటలో అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి... రోజు అనేకమంది ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆరోపిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశ్రమల నుంచి ఘాటైన వాసనలు

- పొగ, వ్యర్థ రసాయనాలతో ఆరోగ్య సమస్యలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు



నవతెలంగాణ-జిన్నారం

ఘాటైన వాసనలు మమ్మల్ని పట్టిపీడిస్తున్నాయి. రసాయన కాలుష్యాల మా పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. ముక్కుపుటాలదిరే విషవాయువులు మా జీవన చిత్రంలో భాగమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ వ్యవహారంతా ఎక్కడో కాదండి... రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో గల ఉమ్మడి జిన్నారం మండలంలోనే సుమండి. ఈ ప్రాంతం పారిశ్రామికంగా ముందంజలో ఉండటమే ఇతర ప్రాంతాలకు తెలిసిందే... ఇక్కడి పరిశ్రమలు నుంచి వెలువడుతున్న ఘాటైన వాసనలు మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయనే ది నగ్న సత్యమంటూ స్థానికులు బావురుమంటున్నారు. వందలాది రసాయన పరిశ్రమలు, ఇతర పరిశ్రమలను ఈ ప్రాంతంలో స్థాపించారు. పరిశ్రమల కార్మికులు, ఉపాధి, ఉత్పత్తి, యాజమాన్యం, ఉత్పత్తి కారకాలు తదితర అంశాలు కలిసొచ్చే ఆర్థిక ఫలాలు తద్వారా అభివృద్ధి అన్నది జగమెరిగిన సత్యమే. అయినప్పటికీ ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా పరిశ్రమల నుంచి వెలువడుతున్న విషవాయువులు, వ్యర్థ ఘన రసాయనాలు, ఇతర కాలుష్య పూరిత అంశాల నిర్వహణలో లోటు పాట్లు ఏమైనప్పటికీ మమ్మల్ని ప్రతినిత్యం వేధిస్తున్న ప్రశ్న అంటూ స్థానికులు ఉసూరుమంటున్నారు. జిన్నారం ఉమ్మడి మండలంలోని బొంతపల్లి, గుమ్మడిదల, అన్నారం, కానుకుంట, మంబాపూర్, కాజిపల్లి, బొల్లారం, గడ్డపోతారం, చెట్ల పోతారం, జిన్నారం, కొడకంల, మంత్రికుంట, నల్లూర్, కొర్లకుంట, మాదారం, కిష్టయ్యపల్లి, అలీనగర్, మండల శివారులోని గాగిల్లాపూర్ తదితర ప్రాంతవాసుల తరచూ ఘాటైన పరిశ్రమల వాయువులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం, రాత్రి సమయాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోందని వాపోతున్నారు. ప్రధానంగా పరిశ్రమలు ఉన్న ప్రాంతాలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారు కూడా పరిశ్రమల నుంచి వెలువడే విష వాయువులు వ్యర్థ ఘన రసాయన పదార్థాల మూలంగా అనేక ఇబ్బందులు పాలు కావాల్సి వస్తుందంటూ ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఘాటైన వాసనలు వచ్చిన సందర్భంలో కళ్ళ మంటలు ఊపిరి సమస్యలు తదితరాలకు సంబంధించిన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందంటు దారుణంగా ఉండటం జిన్నారం ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వర్ధులు వాపోతున్నారు.మరి ముఖ్యంగా వ్యర్థ ఘన రసాయన పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో గుట్టు చప్పుడు కాకుండా పారబోస్తుండటం ఒకవైపు ఐతే ఎటువంటి మరోవైపు రసాయన వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడే కాల్చి వేస్తుండడం కూడా శాపంగా మారింది అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు అనారోగ్యానికి హేతువులుగా మారుతున్న అంటూ వివిధ వర్గాల వారు తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిన్నారం మండల ప్రజలు తరచూ ఎదుర్కొంటున్న ఘాటైన పారిశ్రామిక వాసనలతో ఇబ్బందులు పాలవుతున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఏమాత్రం పట్టదా అంటూ ప్రశ్నిస్తున్నారు.

వస్త్రాధారణ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నారాయణఖేడ్



నారాయణఖేడ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దారం శంకర్ కుతుళ్ల నూతన వస్త్రాధారణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, జిల్లా ఎంపీటీసీ ఫోరం, సర్పంచ్ గుండె రావ్ పాటిల్, అనిల్ పాటిల్, ప్రభాకర్ రెడ్డి, పట్లటి పరుశరామ్ రాథోడ్, కాషాయ్య, మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, కౌన్సిలర్ రాజేష్ చౌహాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు హన్మంతు, సద్దాం, ఆడ్రశేట్ దోపూర్ సంగయ్య, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి రాజు, శ్రీధర్ రెడ్డి, రాంకిషన్, కిషన్, పండరి రెడ్డి, ఆశోక్, రాంచేందర్, బాబూరావ్, గోవింద్ రావ్, రాబ్, ఆరిఫ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు నారాయణ్ జాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రాథోడ్, నాయకులు ఆరిఫ్, కష్ట అమత్, బీబీపేట్ సాయిలు, జైపాల్ నాయక్, రాంరెడ్డి, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇది కడతేరని కష్టాల అంతర్భావం

నవ తెలంగాణ-రాయపోల్

1 కవినై కవిత్వాన్ని ప్రేమిద్దామనుకున్నాను
కానీ నా వ్యక్తిత్వానికి నేనే లోబరచిపోయాను
ఆస్వాదించినా అందరిని ఉపకరిద్దామనుకున్నాను
కానీ నేడు ఆదరణకు నోచుకోలేనివాడినైపోయాను

2 నిజాయితీని నమ్ముకొని నిలుద్దామనుకున్నాను.. నిరంతరం రాత్రులనే గడిపాను
బంధం బలంగా ఉన్నప్పుడు భావోద్వేగాలెన్నో
పంచుకున్నాను

ఆర్థిక స్థితిగతులే ఆనందాన్ని, అందరినీ ఇస్తుందని
తెలుసుకోలేకపోయాను
పట్టుదలతో పట్టిన పుస్తకం మస్తకంలో నిక్షిప్తమై
వెలుగుదారులు చూపుతుందనుకున్నాను

3 నిత్య విద్యార్థినై ప్రజ్ఞాశీలిగా ఎదుగుదామనుకున్నాను
వెల వెలబోతున్న విద్యకు వెలకట్టలేకపోతున్నాను
నేడు బతుకు మార్గం లేక బజారులో బాటసారినై

4 ఒంటరి బతుకుకు ఎంతో ఊరట
లభిస్తుందనుకున్నాను
కానీ కష్టాల కడలిలో గమ్యమెరుగని ఓడలా
మిగిలిపోతాననుకోలేదు
నేను నమ్మిందే నిజమనుకున్నాను

కానీ సమాజంలో నిజానిజాలు గ్రహించలేకపోయాను

5 ప్రశ్నించే గొంతుకై జనం కోసం జీవిద్దామనుకున్నాను
కానీ ఈ జనం అనే ప్రభంజనంలో
ఇమడలేక బలికాబడుతూ ఉండిపోయాను
నా కమ్మగారిన్న భావాలు కనుమరుగవుతున్నాయి
కళ్లలో నీళ్లు కనిపించకుండా ఆవిరైపోతున్నాను

6
రచయితగా రాణిద్దామనుకున్నాను
రాజీపడనంతలో రాయలేని రాతనైపోయాను
నాకు నేనే రాజునకున్నాను
సైనికుడిలా కూడా సహపోలేకపోతున్నాను

7 ఉదయించే సూర్యునిలా ఉల్లాసంగా ఉండేనేను
అసహనం, ఆత్మఘోష అను వేదనతో
అస్తమించిపోతున్నాను

నా మొదటి చిరునామా అయిన 'నవ్వు' నన్ను వదిలి నా నుండి వీడిపోయింది
'విచారం' నాతో విచ్చలవిడిగా వీరోచిత పోరాటం చేస్తోంది
ముసుసలి నేనింలో పూర్తిగా మరిచిపోయాను
మది పెదవుల మానసిక వేదనను గుర్తు అవుతున్నాను
నేను నేనులా కాకుండా చేసింది ఒకే ఒక్కటి.. అదే.. కాలం
గమ్యం కోసం వెతికే బాటసారి యొక్క గతితప్పిన దారిలో
గతాన్ని భవిష్యత్తును భారంగా మోస్తూ
రాసిన పదజాలం నా కలం నుండి..



- బోడ శేఖర్ మహారాజ్, యువ కవి,
గ్రామం: రాయపోల్, మం: రాయపోల్, సిద్దిపేట జిల్లా